1St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 3 సంచిక : 59 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 02 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 59 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Monday 02 March 2026 PAGES : 8 PRICE : 3/-


## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం



### ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 01)

రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ▶మిగతా 2లో

## శత్రు స్థావరాలను భూస్థాపితం చేస్తాం ఇరాన్ అధ్యక్షుడు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 01)

సుప్రీం లీడర్ మరణం తర్వాత ఏర్పాటైన ముగ్గురు సభ్యుల తాత్కాలిక నాయకత్వ మండలి ముఖ్యమైన పనులను మొదలుపెట్టిందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పేర్కొన్నారు. ఖమేనీ చూపిన మార్గంలో ముందుకెళ్తామన్నారు. శత్రు స్థావరాలు భూస్థాపితం అయ్యే వరకు దాడులు కొనసాగిస్తామని, వారిని కోలుకోకుండా దెబ్బతీస్తామని అన్నారు. ఈ మేరకు ముందస్తుగా రికార్డు చేసిన ఓ వీడియోను అధికారిక మీడియాలో ప్రసారం చేశారు. ▶మిగతా 2లో

# పరిశ్రమలు తెస్తాం.. ఉద్యోగాలిస్తాం





(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 01)

జిల్లాలో ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగుపడాలని, ఈ మేరకు కొత్త పరిశ్రమలు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలిస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు.చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీ పైలపేట గ్రామంలో శనివారం జరిగిన ప్రజా వేదికలో మాట్లాడారు. జిల్లాలో సగటున 4.3 మీటర్లలో భూగర్భ జలం లభ్యమవుతోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల అవసరం మేరకు వ్యవసాయ బోర్లు వేయిస్తామని, వెంటనే విద్యుత్తు సదుపాయం కల్పిస్తామని చెప్పారు.

## అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటు చేయండి

### సీజేఐని కోరిన సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 01)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రతిష్టాత్మక నేషనల్ జ్యుడిషియల్ అకాడమీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను కోరారు. అమరావతిలో నిర్మిస్తున్న 'జస్టిస్ సిటీ'ని దేశంలోనే అత్యుత్తమ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, దీనికి న్యాయ వ్యవస్థ సహకారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం విజయవాడలో ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సాదర స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు వివరించారు. కేవలం కోర్టు భవనాలే కాకుండా.. జ్యుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్సిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట అనుసంధానిస్తూ (ఇంటిగ్రేట్) బెస్ట్ జ్యుడిషియల్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ సంస్థల ఏర్పాటుకు అవసరమైన భూములను కేటాయించేందుకు, ఇతరత్రా పూర్తి సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి భరోసా ఇచ్చారు.

**మధ్యవర్తిత్వానికి ఆర్థిక ప్రోత్సాహం**

సమాజంలో మధ్యవర్తిత్వం ద్వారా సత్వర న్యాయం అందాల్సిన ఆవశ్యకతను సీఎం నొక్కిచెప్పారు. గతంలో గ్రామాల్లో పెద్దమనుషుల సమక్షంలో చాలా సమస్యలు ▶మిగతా 2లో

## ఇజ్రాయెల్, పాకిస్థాన్ పక్క దేశాలను బతకనివ్వవు... ఖమేనీ హత్య అన్యాయం: ఒవైసీ ఆక్రోశం



### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్య అనైతికం మరియు చట్టవిరుద్ధమన్న ఒవైసీ

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 01)

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హత్యను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది పూర్తిగా అనైతికమని, చట్టవిరుద్ధమైన చర్య అని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులకు దిగడాన్ని ఆయన తప్పుబట్టారు. ఖమేనీని తమ నాయకుడిగా భావించే షియా ముస్లింలకు ఆయన తన పార్టీ తరఫున సానుభూతి తెలిపారు.జెనీవాలో ఇరాన్-అమెరికా మధ్య చర్చలు జరుగుతున్న సమయంలోనే ఈ దాడులు జరగడం దురదృష్టకరమని ఒవైసీ అన్నారు. "చర్చలు సఫలమైతే అణ్వాయుధాల విషయంలో ఇరాన్ సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉండేది. కానీ, పవిత్ర రంజాన్ మాసం అని కూడా చూడకుండా ట్రంప్, నెతన్యాహు ▶మిగతా 2లో

## దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

### విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 01)

అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు.రాజధాని నిర్మాణంలో భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషయల్ ▶మిగతా 2లో

## రాజకీయ విమర్శలు మానుకొని.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి: బండి సంజయ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 01)

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా మెజార్టీ సీట్లు గెలిచినా, మేయర్ పదవి రాకుండా అడ్డుకునేందుకు విఫలయత్నం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలు మానుకొని, కేంద్రం, రాష్ట్రం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం విజయనగర్ కాలనీలో ఆదివారం బండి సంజయ్ పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ఏకగ్రీవమైన విజయనగర్ కాలనీ భాజపా గ్రామ సర్పంచ్ సాదుల అమూల్యకు రూ.10 లక్షల నిధులు అందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భాజపా బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవ సర్పంచ్‌లుగా గెలిపిస్తే.. ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు ఇస్తానని చెప్పినట్లు గుర్తు చేశారు.ఎంపీ నిధుల కింద తనకు వచ్చే రూ.5 కోట్లతో తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 5 జిల్లాల్లో అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నానని చెప్పారు. తన నియోజకవర్గ పరిధిలోని 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు ఇచ్చానని, తన జీతం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 15 వేల మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించానని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్‌లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాలు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని బండి సంజయ్ అన్నారు.

## ఖమేనీ భేటీపై పక్కా సమాచారం.. తొలి టార్గెట్ ఆయనే..

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,మార్చి 01)

ఇరాన్ అగ్రనేత ఖమేనీ కదలికలు.. షెడ్యూల్ పక్కాగా అమెరికా వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయనే లక్ష్యంగా చేసుకొని అమెరికా ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని మొదలుపెట్టింది. శనివారం ఖమేనీ తన కీలక సలహాదారులైన షాంఖానీ, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీతో భేటీ అయ్యారు. ఈ సమావేశ సమాచారమే దాడులు చేసేలా అమెరికాను పురిగొల్పింది. నిఘా సంస్థ సీఐఏ కొన్ని నెలలుగా ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సమన్వయంతో ఖమేనీ కదలికలపై నిఘా ఉంచింది. ఖమేనీ పాలన భవనాల్లో ఒక చోట ఈ భేటీ జరగనున్నట్లు గుర్తించారు. దీంతో అక్కడే దాడిచేయాలని అమెరికా, ఇజ్రాయెల్ భావించాయి. కాకపోతే ఆ భవన ప్రాంగణాల్లో ఎక్కడ ఖమేనీ ఉన్నారో ఆ దేశాల



వద్ద కచ్చితమైన సమాచారం లేదు. ఖమేనీ భేటీ కూడా శనివారం సాయంత్రం జరగాల్సి ఉన్నట్లు సమాచారం ఉన్నా.. ఆ తర్వాత దాని షెడ్యూల్ ఉదయానికి మారినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. దీంతో దాడి సన్నాహాలను వేగవంతం చేశాయి.

**ఖమేనీ నివాసంపై 30 బాంబులు..**

ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ నివాస కాంప్లెక్స్(లీడర్‌షిప్ హౌస్), సమీపంలో ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు 30 బాంబులతో దాడి చేసినట్లు ▶మిగతా 2లో

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

సిటీని నిర్మిస్తామని తెలిపారు. ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.

అంతకుముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్, పాకిస్థాన్ పక్క దేశాలను బతకనివ్వవు...

## ఖమేనీ హత్య అన్యాయం: ఒవైసీ ఆక్రోశం

దాడులకు తెగబడ్డారు. నెతన్యాహుకు అసలు మానవత్వమే లేదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌పై జరిగిన దాడుల్లో 200 మందికి పైగా చనిపోయారని, ముఖ్యంగా ఒక బాలికల పాఠశాల ధ్వంసమై 108 మంది విద్యార్థినులు ప్రాణాలు కోల్పోవడం తనను కలచివేసిందన్నారు.ఇజ్రాయెల్ తీరును పాకిస్థాన్‌తో పోల్చిన అసదుద్దీన్.. ఈ రెండు దేశాలు ఆక్రమణదారులని, తమ పొరుగు దేశాలను ప్రశాంతంగా ఉండనివ్వడం లేదని విమర్శించారు. ఇజ్రాయెల్ ఇరాన్‌పై, పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్‌పై చేస్తున్న దాడులే ఇందుకు నిదర్శనమని అన్నారు. నెతన్యాహు పాలనలో పాలస్తీనాలో 70 వేల మంది ఊచకోతకు గురయ్యారని ధ్వజమెత్తారు. ట్రంప్, నెతన్యాహు భావిస్తున్నట్లు ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు జరగదని ఆయన స్పష్టం చేశారు.యుద్ధాన్ని ఆపడానికి భారత్ తన వంతు పాత్ర పోషించాలని ఒవైసీ డిమాండ్ చేశారు. "గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారు. ఒమన్ పోర్టులో జరిగిన దాడిలో ఇప్పటికే కొందరు భారత కార్మికులు గాయపడినట్లు సమాచారం ఉంది. ఉమ్రా కోసం వెళ్లిన వారు విమానాలు రద్దై, డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఖమేనీ హత్యను ఖండించి, ఈ యుద్ధాన్ని ఆపడానికి కృషి చేయాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. యుద్ధం ఆగకపోతే ఆ ప్రాంతమంతా అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు.

# పరిశ్రమలు తెస్తాం.. ఉద్యోగాలిస్తాం

**విద్యార్థినికి ఆటోగ్రాఫ్ ఇస్తూ..**

**ఉద్యాన సాగుకు ప్రణాళిక..**

జిల్లాలో ఎక్కువగా మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. ఇది లాభదాయకంగా ఉందని రైతులు భావిస్తున్నారు. మొక్కజొన్న కంటే పండ్ల తోటలు, కూరగాయలపై దృష్టి సారించాలి. ఉద్యాన పంటలు వేసేందుకు ముందుకు రావాలి. ఇందుకు అన్ని విధాలా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుంది. రానున్న రెండేళ్లలో జిల్లాలో 40 వేల నుంచి 50 వేల ఎకరాల్లో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. జిల్లాకు విశాఖ మెగా సిటీతో పాటు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, సముద్ర తీర ప్రాంతం.. ఇలా అన్నీ అందుబాటులో ఉన్నాయి. పండ్లు, కూరగాయల ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతులు చేసుకునే అవకాశం ఉంది.

**45 ఏళ్ల శ్రమిస్తేనే తెదేపాకు ఈ బ్రాండ్ :** పార్టీ నియోజకవర్గ శ్రేణుల సమావేశంలో సీఎం మాట్లాడారు. 'తెదేపాకు బ్రాండ్ ఒక్కరోజులో రాలేదు. 45 ఏళ్ల శ్రమిస్తేనే అది సాధ్యమైంది. కార్యకర్తలంతా కుటుంబ సభ్యులే. తెదేపా పనైపోయిందంటూ ప్రగల్భాలు పలికినవారంతా కాలగర్భంలో కలిసిపోయారు. ప్రజలు మన మీద విశ్వాసం పెట్టుకున్నారు. వైకాపాకు ప్రతిపక్ష హోదా లేకుండా 11 సీట్లు ఇచ్చారంటే ఆ పార్టీపై ప్రజలకున్న కోపం, రాష్ట్రానికి చేసిన ద్రోహమే కారణం.' అని సీఎం అన్నారు. ప్రజలతో నిత్యం మమేకం కావాలని సూచించారు. పార్టీకి మీరే బలమని, అధికారంలోకి వచ్చామన్న ధీమా వద్దన్నారు. 'నమ్మకం కుదరకపోతే ఎవరినైనా సరే పక్కన పెడతాను. మైటీడీపీ యాప్‌లో ప్రతి కార్యకర్త పనితీరును పరిశీలిస్తున్నాం. దీని ఆధారంగా సముచిత స్థానం కల్పిస్తాం.' అని చెప్పారు.

**ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ..**

**విమానాశ్రయంతో మారనున్న రూపు:** భోగాపురంలో ప్రారంభించనున్న అంతర్జాతీయ విమానాశ్రయం విజయనగరం జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చనుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయి. పలు ఐటీ సంస్థలు విశాఖకు వస్తున్నాయి. ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**పింఛను లబ్ధిదారులతో కలిసి అభివాదం**

**మూడేళ్లలో పూర్తి..**'ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేసి, ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం. వంశధార-నాగావళి, నాగావళి-చంపావతి నదుల అనుసంధాన ప్రక్రియను పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా గోదావరి

## మొదటిపేజీ తరువాయి

జలాలను జిల్లాకు తీసుకొస్తాం. తోటపల్లి ప్రాజెక్టును ప్రారంభించి, పూర్తి చేసి నీళ్లిచ్చా' అని సీఎం పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులన్నీ ఇలా తీర్చిదిద్దండి.. చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రి పరిశుభ్రంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యులు, సిబ్బందిని అభినందించారు. ఈ ఆసుపత్రిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులను తీర్చిదిద్దాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సూచించారు.

**విద్యార్థినితో మాట్లాడుతూ..**

**విద్యార్థినులతో మాటామంతి :** హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన అనంతరం సీఎం బాలికలతో ముచ్చటించారు. 'ఏం చదువుతున్నారు.. క్యాన్సర్ పట్ల అవగాహన ఉందా..' అని ప్రశ్నించారు. సర్వైకల్ క్యాన్సర్‌తో ముందు తరాలను పోగొట్టుకున్నామని, భవిష్యత్తులో ఆ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని విద్యార్థినులకు వివరించారు. సీఎం ఆటోగ్రాఫ్ కావాలని అడిగిన బాలికకు నవ్వుతూ సంతకం చేసి ఇచ్చారు.

ఆసుపత్రి మొదటి అంతస్తు నుంచి కిందకు వచ్చే క్రమంలో ఓ మూలలో కొద్దిపాటి వస్తువులు బయట ఉండడాన్ని గమనించిన సీఎం దాన్ని స్టోర్ రూమ్‌గా మార్చాలని ఆదేశించారు. సిబ్బంది రోగుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని సూచించారు.

వ్యాక్సినేషన్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం

**స్వాగతం పలికిన జిల్లా నేతలు**

ముఖ్యమంత్రి హెలిప్యాడ్ దగ్గర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, చీపురుపల్లి, రాజాం, ఎస్.కోట, నెల్లిమర్ల, ఎచ్చెర్ల, విజయనగరం ఎమ్మెల్యేలు కిమిడి కళావెంకటరావు, కోండ్రు మురళీమోహన్, కోళ్ల లలితకుమారి, లోకం మాధవి, ఎన్.ఈశ్వరరావు, పూసపాటి అదితి గజపతిరాజు, తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితరులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డి.వీరపాండ్యన్ , తెదేపా రీజనల్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి, విజయనగరం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్ పాల్గొన్నారు.

**ప్రజా వేదికలో పాల్గొన్న అశేష జనవాహిని**

**రాష్ట్రానికి మంచి రోజులు..**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని, వ్యవస్థలను నాశనం చేసింది. ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది. తెలుగు ప్రజల ప్రతినిధిగా రాష్ట్ర పునర్ నిర్మాణానికి అహర్నిశలు కృషిచేస్తున్నందుకు సీఎంకు ధన్యవాదాలు.

**కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ**

**ఆర్‌ఈసీఎస్‌ను పునరుద్ధరించాలి**

'చీపురుపల్లి ఆర్‌ఈసీఎస్‌ను పునరుద్ధరించాలి. తోటపల్లి ప్రాజెక్టుకు మీరే శంకుస్థాపన చేసి, పనులు పూర్తిచేసి ప్రారంభించారు. 2019-24 మధ్యకాలంలో పాలకులు ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. కాలువల్లో పూడికలు కూడా తీయించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాలువల్లో పనులు ప్రారంభమయ్యాయి. గుర్ల మండలంలో రూ.5 వేల కోట్ల పెట్టుబడితో 1,100 మందికి ఉపాధి కల్పించేందుకు ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.

# మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు.ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది.అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

# శత్రు స్థావరాలను భూస్థాపితం చేస్తాం ఇరాన్ అధ్యక్షుడు

మరోవైపు.. ఒకటి, రెండు రోజుల్లో నూతన సుప్రీం లీడర్‌ను ఎంచుకునే అవకాశం ఉన్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు.

**తాత్కాలిక లీడర్‌గా అరాఫీ..**

ఖమేనీ మరణంతో తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతుల్లా అలీరేజా అరాఫీని ఇరాన్ నియమించినట్లు తెలిసింది. రాజ్యాంగం ప్రకారం కొత్తగా ఏర్పాటైన ముగ్గురు సభ్యుల నాయకత్వ మండలితోపాటు గార్డియన్ కౌన్సిల్ లో అలీరేజా ఉన్నారు. 2019లోనే ఈయనను గార్డియన్ కౌన్సిల్‌లోకి ఖమేనీ తీసుకున్నారు. శాశ్వత సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు అలీరేజా నేతృత్వంలో ఈ మండలి బాధ్యతలు నిర్వర్తిస్తుందని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఏ వెల్లడించింది.

**ఖమేనీ భేటీపై పక్కా సమాచారం.. తొలి టార్గెట్ ఆయనే..!**

ఖమేనీ మరణం నేపథ్యంలో ఇరాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 111ను యాక్టివేట్ చేసింది. దీని ప్రకారం నూతన సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ముగ్గురు సభ్యుల అత్యవసర మండలి ఏర్పాటు కావాల్సి ఉంటుంది. ఇందులో దేశాధ్యక్షుడు, చీఫ్ జస్టిస్‌తోపాటు గార్డియన్ కౌన్సిల్ నుంచి ఓ మత పెద్ద ఉంటారు.

**శత్రు స్థావరాలను భూస్థాపితం చేస్తాం - ఇరాన్ అధ్యక్షుడు**

సుప్రీం లీడర్ మరణం తర్వాత ఏర్పాటైన ముగ్గురు సభ్యుల తాత్కాలిక నాయకత్వ మండలి ముఖ్యమైన పనులను మొదలుపెట్టిందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పేర్కొన్నారు. ఖమేనీ చూపిన మార్గంలో ముందుకెళ్తామన్నారు. శత్రు స్థావరాలు భూస్థాపితం అయ్యే వరకు దాడులు కొనసాగిస్తామని, వారిని కోలుకోకుండా దెబ్బతీస్తామని అన్నారు. ఈ మేరకు ముందస్తుగా రికార్డు చేసిన ఓ వీడియోను అధికారిక మీడియాలో ప్రసారం చేశారు. మరోవైపు.. ఒకటి, రెండు రోజుల్లో నూతన సుప్రీం లీడర్‌ను ఎంచుకునే అవకాశం ఉన్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు.

**తాత్కాలిక లీడర్‌గా అరాఫీ..**

ఖమేనీ మరణంతో తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతుల్లా అలీరేజా అరాఫీని ఇరాన్ నియమించినట్లు తెలిసింది. రాజ్యాంగం ప్రకారం కొత్తగా ఏర్పాటైన ముగ్గురు సభ్యుల నాయకత్వ మండలితోపాటు గార్డియన్ కౌన్సిల్ లో అలీరేజా ఉన్నారు. 2019లోనే ఈయనను గార్డియన్ కౌన్సిల్‌లోకి ఖమేనీ తీసుకున్నారు. శాశ్వత సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు అలీరేజా నేతృత్వంలో ఈ మండలి బాధ్యతలు నిర్వర్తిస్తుందని ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఏ వెల్లడించింది.

**ఖమేనీ భేటీపై పక్కా సమాచారం.. తొలి టార్గెట్ ఆయనే..!**

ఖమేనీ మరణం నేపథ్యంలో ఇరాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 111ను యాక్టివేట్ చేసింది. దీని ప్రకారం నూతన సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ముగ్గురు సభ్యుల అత్యవసర మండలి ఏర్పాటు కావాల్సి ఉంటుంది. ఇందులో దేశాధ్యక్షుడు, చీఫ్ జస్టిస్‌తోపాటు గార్డియన్ కౌన్సిల్ నుంచి ఓ మత పెద్ద ఉంటారు.

# అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటు చేయండి

పరిష్కారమయ్యేవని, తన తండ్రి కూడా గ్రామంలో ఇలాంటి పెద్దరికం వహించి ఎన్నో వివాదాలను పరిష్కరించారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఈ విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారమైతే రూ.10 వేలు, ఒకవేళ పరిష్కారం కాకపోయినా ఆ ప్రక్రియలో పాల్గొన్నందుకు రూ.3 వేలు అందిస్తామని ప్రకటించారు. న్యాయం త్వరగా జరిగితేనే అభివృద్ధి వేగవంతం అవుతుందని, అందుకే ఇలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రభుత్వానికి భారం కాదని అభిప్రాయపడ్డారు.

**బ్లూ-గ్రీన్ సిటీగా అమరావతి**

దేశంలోనే ఎక్కడా లేని విధంగా అమరావతిని బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం తెలిపారు. 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇవ్వడం చారిత్రక ఘట్టమని కొనియాడారు. ప్రజల అవసరాలు, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక బలం కలగలిసిన నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఖమేనీ భేటీపై పక్కా సమాచారం.. తొలి టార్గెట్ ఆయనే..

వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. ఇరాన్ సైనిక, పౌర నాయకత్వాలు సంయుక్త సమావేశం నిర్వహిస్తే దాడి చేసేందుకు అమెరికా నిఘా సంస్థ కాచుకొని కూర్చొంది. ఇలాంటివి మూడు భేటీలు శనివారం జరగనున్నట్లు వాటికి ఉప్పందింది. వీటిల్లో ఖమేనీ లొకేషన్ కూడా కచ్చితంగా తెలిసింది. దీంతో తొలివిడతలోనే అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఆ ప్రాంతంపై విరుచుకుపడ్డాయి. అధ్యక్షుడు మసూద్ పెజష్కియాన్‌ను కూడా లక్ష్యంగా చేసుకొన్నా.. ఆయన ప్రాణాలతో బయటపడ్డారు.

**ఈ దాడులకు ఆంథ్రోపిక్ ఏఐ..**

ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా ఆంథ్రోపిక్ క్లాడ్ ఏఐని వాడినట్లు వాల్‌స్ట్రీట్ కథనంలో పేర్కొంది. అనంతరం ఈ కంపెనీ టూల్స్‌ను ఫెడరల్ ఏజెన్సీల వినియోగంపై దశల వారీగా నిషేధం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. అయినా ఇంటెలిజెన్స్ అసిస్టెన్స్, లక్ష్యాలను గుర్తించడం, యుద్ధక్షేత్ర పరిస్థితులను అంచనావేయడం వంటి సేవలకు పెంటగాన్ వినియోగించింది. ఇప్పటికే పాలంటైర్, అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో కలిపి ఆంథ్రోపిక్ అమెరికా సైన్యానికి సేవలు అందిస్తోంది. అయితే.. అమెరికా రక్షణశాఖతో విభేదాల కారణంగా ఇటీవల ఆంథ్రోపిక్‌ను ఫెడరల్ ఏజెన్సీల్లో వాడకంపై నిషేధం విధించారు. వెనెజువెలా అధినేత మదురోను అదుపులోకి తీసుకొనే వేళ కూడా ఆంథ్రోపిక్‌ను వాడినట్లు తెలుస్తోంది. ఓపెన్ ఏఐ, గూగుల్, ఎక్స్‌ఏఐ కృత్రిమ మేధ సేవలను కూడా అమెరికా వాడుతోంది.

**తోమహాక్ క్షిపణులు.. ఆత్మాహుతి డ్రోన్లు..**

అమెరికా తన అత్యాధునిక ఆయుధాలను ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో వాడినట్లు ఆ దేశ వార్ సెక్రటరీ పీట్ హెగ్సెత్ వెల్లడించారు. అమెరికా వాడిన వాటిల్లో స్టెల్త్‌జెట్‌లు కూడా ఉన్నాయి. ఈ దాడిలో తొలిసారి చౌకబారు వన్‌వే డ్రోన్లను అమెరికా రంగంలోకి దించడం గమనార్హం. ఇప్పటి వరకు ఇరాన్ ఈ తరహా డ్రోన్లను వాడుతూ వస్తోంది.

ఇరాన్ చుట్టుపక్కల స్థావరాల నుంచి అమెరికా హిమార్స్ రాకెట్‌లను కూడా ప్రయోగించింది. సుదూరాల నుంచే లక్ష్యాలను ఛేదించే ఆయుధాలను కూడా రంగంలోకి దించినట్లు కథనాలు వెలువడుతున్నాయి. అమెరికాలోని అరిజోనా ఫినిక్స్ కేంద్రంగా పనిచేసే స్పెక్ట్రెవర్క్స్ తయారు చేసిన ᴸᵁᶜᴬᔆ (లోకాస్ట్ అన్ మ్యాన్డ్ అటాక్ సిస్టమ్)ను ఈ దాడి కోసం రంగంలోకి దించారు. వీటి ఒక్కోదాని విలువ 35,000 డాలర్లు మాత్రమే. సెంట్‌కామ్ వీటి ఫొటోలను షేర్ చేసింది. సదరు కంపెనీ మాత్రం వీటి వినియోగంపై స్పందించలేదు. ఇక అమెరికా నమ్మకమైన ఆయుధం తోమహాక్ క్షిపణులను కూడా ఈ దాడుల్లో వాడారు. ఒక్కో క్షిపణి ఖరీదు 1.3 మిలియన్ డాలర్లు.

# సర్వసభ్య సమావేశంలో సమస్యల పై ధ్వజమెత్తిన ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 01)




సర్వసభ్య సమావేశంలో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు, పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ పలు సమస్యల పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఎంపీపీ గంగసాని లక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ పామూరు పట్టణంలో నీటి సమస్య, డ్రైనేజీ రోడ్లు, పలు సమస్యల పై అధికారులు దృష్టికి అర్జీ రూపంలో అందజేశారు. అనంతరం పామూరు పంచాయతీ అన్ని విధాల అభివృద్ధి చెందాలని తెలుగుదేశం ప్రభుత్వం పంచాయతీలు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# లిఖిత ప్రతిభకు చీఫ్ విప్ జీవీ ప్రోత్సాహం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 01)



ఇండోనేషియాలో ఈ నెల 14 నుంచి 19 వరకు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్‌లో గెలుపొందిన ఇండియా జట్టులో శావల్యాపురం మండలంలోని కనమర్లపూడికి చెందిన ముక్కపాటి లిఖిత అత్యుత్తమ ప్రదర్శన చేసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించింది. స్వదేశానికి చేరుకున్న ఆమె ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుని ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంలో జీవి ఆంజనేయులు లిఖితను ప్రత్యేకంగా అభినందించారు. లిఖిత భవిష్యత్తులో మరింతగా రాణించి జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించాలని జీవి ఆంజనేయులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రూ.25వేల ఆర్థిక సాయం క్రీడాకారుని లిఖితకు జీవీ ఆంజనేయులు అందజేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

25.01.26 ఆదివారం


# పామూరు సర్పంచ్ పీఠం పై నేతల ఆశలు

### వైసీపీ నేతలు టిడిపి గూటికి
### ఆర్యవైశ్యులే ప్రధాన పార్టీలను నడిపించేది
### పామూరు పట్టణంలో వైసీపీకి నాయకుడెవరు




**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 01)**

కనిగిరి మున్సిపాల్టీ తర్వాత పామూరు మేజర్ పంచాయతీ పెద్దది. కనిగిరి కంటే వ్యాపార రంగంతో పాటు భూముల విలువ ఎక్కువే. కనిగిరి కంటే పామూరులో రాజకీయ చైతన్యం కూడా ఎక్కువే. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండడంతో పామూరు సర్పంచ్ పీఠం పై నేతల ఆశలు పెరుగుతున్నాయి. ఓట్ల పరంగా ఆర్యవైశ్యుల ఓట్లు 2000 లోపే అయినా ఆ సామాజిక వర్గం నాయకులే పామూరు పంచాయతీలో రాజకీయాన్ని నడిపిస్తుంటారు. వైసీపీకి పెద్ద దిక్కుగా ఉంటున్న ప్రస్తుత ఉపసర్పంచ్ యాదాల సాయి మార్కాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో అంతా తానై వ్యవహరించే సాయి సైకిల్ ఎక్కడంతో పామూరు పట్టణంలో వైసీపీకి నాయకుడు ఎవరనే చర్చ జరుగుతుంది. సాయి చేరికతో పామూరు సర్పంచ్ పీఠం పై ఆశ పెంచుకున్న పలువురు నాయకులు అంతర్మథనం పడుతున్నారు. టిడిపి నాయకులు పందిటి హరీష్, తడికమల్ల సుబ్బారావు లు సర్పంచ్ పీఠం పై ఆశ పెట్టుకున్నారు. అయితే వైసీపీని వీడి ఉపసర్పంచ్ టీడీపీలో చేరడంతో సర్పంచ్ బరిలో సాయి కూడా ఉంటాడనే చర్చ నడుస్తోంది. పామూరులో ఒక్క సారిగా మారిన రాజకీయ సమీకరణాలతో

# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

### రెండేళ్లలో రెండు సార్లు వేతనాల పెంపు
### ప్రతి కేంద్రానికి ప్రత్యేక నిధులు
### గ్రాట్యుటీ అమలు, మినీ కేంద్రాల అప్‌గ్రేడ్
### కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి కొత్త దిశ
### పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మార్చి 01)**

అంగన్వాడీలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

**చరిత్రలో తొలిసారిగా రెండు సార్లు వేతనాల పెంపు...**

గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్వాడీ వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

**మౌలిక సదుపాయాలకు ప్రత్యేక దృష్టి...**

అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు చెప్పారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రానికి టీవీ, ఆర్‌ఓ, టాయిలెట్ సౌకర్యం, టీచర్లు మరియు ఆయాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. వేసవిలో 15 రోజుల సెలవులు, పిల్లలకు ఆటవస్తువులు, పాఠాలు చెప్పడానికి చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు కూడా అందించినట్లు వెల్లడించారు.

**జీతాల ఆలస్యానికి శాశ్వత చెక్....**

ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

**5జి స్మార్ట్ ఫోన్లతో సేవల్లో వేగం....**

రాష్ట్రవ్యాప్తంగా 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్ ఫోన్లు అందించామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల హాజరు 70 శాతం నుంచి 96 శాతానికి పెరగడం కూటమి పాలన ఫలితమని పేర్కొన్నారు.

# 8 వేలు దాటిన సైకిళ్ల పంపిణీ మహా క్రతువు

### మంచి పనులకు దాతల సాకారం ఉంటుందనడానికి సైకిళ్ల పంపిణీ నిదర్శనం
### దాతల సాయంతో త్వరలోనే పాఠశాలల్లో రక్షిత తాగునీటి ప్లాంట్లు
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 01)**

అద్దంకి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 8 వేలకు పైగా విద్యార్థులకు ఉచితంగా అందజేసినట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. (తరువాయి 4లో...)

# భూ వివాదాల్లో బొల్లా జైలుకు వెళ్లడం ఖాయం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు
### అసత్య ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్ బొల్లా
### పల్నాడు సమగ్ర అభివృద్ధికి సీఎంను కలవనున్న జిల్లా ఎమ్మెల్యేలు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 01)**

ఐదేళ్ల వైసిపి పాలనలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని బొల్లా బ్రహ్మనాయుడు చేసిన భూ ఆక్రమణలు, దందా ల వివాద కేసుల్లో బొల్లా జైలుకు వెళ్లడం ఖాయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బొల్లా బ్రహ్మనాయుడు ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే అధికారం అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూమిలే కాకుండా దౌర్జన్యంగా ప్రైవేటు భూముల్ని కూడా ఆక్రమించారని విమర్శించారు. భూ దందాలకు పాల్పడిన బొల్లా దొంగే.. దొంగ.. దొంగ అన్న చందంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకున్న బ్రహ్మనాయుడు వినుకొండ కొండ చుట్టూ దౌర్జన్యంగా, కారు చౌకగా భూములు కాజేసి చుట్టూ రోడ్లు వేసుకునేందుకు రామలింగేశ్వర స్వామి కల్లోకి వచ్చాడని, గిరి ప్రదర్శన రోడ్డు వేస్తానని ప్రజాధనంతో తన భూముల వరకు రోడ్లు వేయించుకొని ప్రజలను మోసం చేశాడని అన్నారు. కారంపూడి రోడ్డు చెక్కవాగు వద్ద 4 ఎకరాలు భూమిని కొన్న బొల్లా దళిత క్రిస్టియన్ కు చెందిన జోసెఫ్ ఫ్రెడ్రిక్ 2 ఎకరాల భూమిని ఆక్రమించాడని, కొండ వద్ద ఒక బీసీ పేద కుటుంబానికి చెందిన కనమల నాసరయ్య భూమిని అక్రమంగా కాజేచేశారని, వెంకట్రావు, హనుమంతరావు లకు చెందిన ప్రైవేటు ఆస్తులను దౌర్జన్యంగా బ్రహ్మనాయుడు ఆక్రమిస్తే బాధితుల కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇలా ఎన్నో ప్రభుత్వ ప్రైవేటు భూములను ఆక్రమించిన బొల్లా బ్రహ్మనాయుడు పై కోర్టులో కేసులు నడుస్తున్నాయని, భూ




వివాదాల కేసుల్లో బ్రహ్మనాయుడు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. గంజాయి, గుట్కా, మట్కా, మట్టి, ఇసుక ఇలా అవినీతి అక్రమాలను నియోజకవర్గం వైసీపీ నాయకులకు మండలాల వారీగా పంచి నాడు 'దీ' టాక్స్ వసూలు చేసావని అన్నారు. అవినీతి, అక్రమాలు, భూ దందాలు చేసిన నీవు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించే స్థాయి నీకు లేదని చీఫ్ విప్ జీవి ఖండించారు. నాడు టిడిపి పాలనలో తాము శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 160 కోట్లు తెచ్చామని, 500 కోట్లు విలువచేసే చీరాా స్థలాన్ని మున్సిపాలిటీకి బదలాయిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు క్యాబినెట్ ఆమోదంతో 146 జీవో ఇవ్వటం జరిగిందన్నారు. దానిని కూడా నేనే తెచ్చానని బ్రహ్మనాయుడు అసత్య ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది నేనని, ప్రజల భాగస్వామ్యంతో రామలింగేశ్వర స్వామి దేవాలయానికి శ్రీకారం చుట్టింది మేమేనని చీఫ్ విప్ జీవి స్పష్టం చేశారు. తాము అభివృద్ధికి శంకుస్థాపనలు చేస్తే అవన్నీ మేమే చేశామని బీరాలు పలుకుతూ అసత్య ప్రచారాలు చేసుకోవటం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలలో వినుకొండ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా నిధులు తెచ్చావా అని ప్రశ్నించారు. కొండ ఘాట్ రోడ్డు, గిరి ప్రదర్శన రోడ్డు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, మెట్ల మార్గాన్ని ప్రజల భాగస్వామ్యంతో మేము పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 210 కోట్లతో వినుకొండ పట్టణ శాశ్వత త్రాగు నీటి పథకాన్ని త్వరలో పూర్తి చేసి చూపిస్తామని వివరించారు. వరికపాడిసెల ప్రాజెక్టుకు అన్ని అనుమతులతో పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అలాగే త్వరితగతిన ఎన్ఎస్పి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్, స్టేడియం తదితర అభివృద్ధి కి నిధులు ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని త్వరలోనే అభివృద్ధి పనులు జరుగుతాయని స్పష్టం చేశారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బ్రహ్మనాయుడు చేస్తున్న నిరాధారమైన విమర్శలకు ఆరోపణలకు తాము సమాధానం (తరువాయి 4లో...)

# ఇన్‌స్పైర్ మనక్ అవార్డు సాధించిన ఆల్ఫా విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 01)
2025–26 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ పొదిలి మండల నుంచి జిల్లా స్థాయికి పట్టణంలోని ఆల్ఫా స్కూల్ కు చెందిన విద్యార్థిని బద్దిగం కావ్యశ్రీ ఎంపికయ్యింది. వివరాల్లోకి వెళితే పొదిలి పట్టణంలోని ఆల్ఫా




స్కూల్‌లో 8వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న బద్దిగం కావ్యశ్రీ ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఆల్ఫా స్కూల్ తరపున ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మాలకొండరెడ్డి, రితీష్ నాయర్, ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్, అధ్యాపక బృందం అవార్డ్ సాధించిన బద్దిగం కావ్యశ్రీ ని అభినందించారు. ప్రత్యేకంగా జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల బద్దిగం కావ్యశ్రీ వారి తల్లి దండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే తమ పాపను ప్రోత్సహించిన స్కూల్ యాజమాన్యానికి, ప్రిన్సిపల్ కి పాప తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ ప్రవర్తనతో నష్టపోతున్న పట్టణ ప్రజలు బిజెపి రాష్ట్ర నాయకులు పివి కృష్ణారావు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 01)
మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ ప్రవర్తన కారణంగా మార్కాపురం పట్టణ ప్రజానికం నష్టపోతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు పి వి కృష్ణారావు ఆరోపించారు. ఆదివారం మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో నమ్మకంతో మార్కాపురం మున్సిపాలిటీలో ప్రజలు కౌన్సిలర్లు, చైర్మన్‌ని ఎన్నుకుంటే ఆ ప్రజలకే శాపంగా మున్సిపల్ కౌన్సిల్ తీరు ఉందన్నారు. కౌన్సిల్ సమావేశాలు జరగక గత 14 నెలలుగా ఎన్నో బిల్లులు ఆగిపోయాయని, మార్కాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. దీనికి కారణం సిద్ధాంతాలు, పద్ధతులు లేని పార్టీలను ప్రజలు ఎన్నుకోవడమే తప్పైందన్నారు. మీ ప్రవర్తనల కారణంగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని తమ కార్యాలయం దృష్టికి వచ్చాయని, ఇప్పటికైనా మీ పద్ధతులు, ప్రవర్తనలు మార్చుకొని మార్కాపురం మున్సిపల్ పరిధిలోని ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ పని చేయాలని కోరుతున్నామన్నారు. మీ మున్సిపల్ అవసరాలు ఏవో రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అధిక నిధులు రాబట్టే ప్రయత్నాలు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కే శ్రీకాంత్, రామకృష్ణ, డి శ్రీను, కమల్, మద్దెల ప్రసాద్, నవీన్, బంగారు బాబు, వెంకటేశ్వరరెడ్డిలు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మాన్యం ఆక్రమించిన వారిని అరెస్టు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)
సంతనూతలపాడు మాదిగ మాన్యం ఆక్రమించిన రెడ్ల ముఠాను అరెస్టు చేయాలని, మాదిగల మాన్యం మాదిగలకే స్వాధీనం చేయాలని, సంతనూతలపాడు ఎస్ఐ అజయ్ బాబు, ఎమ్మార్వో లక్ష్మీనారాయణరెడ్డిని సస్పెండ్ చేయాలని కోరుతూ ఈ నెల 3వ తేదీ మంగళవారం ఒంగోలు అంబేద్కర్ భవన్లో ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిఎస్, విప్లవ సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు, దళిత సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు ఈ సమావేశానికి హాజరై మాదిగల భూ పోరాటానికి మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# 8 వేలు దాటిన సైకిళ్ల పంపిణీ మహా క్రతువు



అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురువ మండలంలోని వేమవరం ఉన్నత పాఠశాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు పర్యటించి 44 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ చదివే కొందరు పేద విద్యార్థులకు కూడా సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు 8 వేలకు పైగా సైకిళ్లను దాతల సహకారంతో ఉచితంగానే విద్యార్థులకు అందించగలిగామన్నారు. ఇందులో ఒక వెయ్యి సైకిళ్లను తమ కంపెనీ తరుపున విద్యార్థులకు అందించడంపై మంత్రి గొట్టిపాటి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వాలే అన్ని పనులూ చేయలేవన్న మంత్రి., మంచి పనులు చేస్తుంటే ప్రజలు కూడా సహకరిస్తారనడానికి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమమే నిదర్శనమన్నారు. విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం చూసిన ఒక దాత పాఠశాలల్లో రక్షిత తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని తనకు రూ.12 లక్షలు ఇచ్చారని వెల్లడించారు. ఈ డబ్బుతో 8 పాఠశాలల్లో త్వరలోనే రక్షిత తాగునీటి ప్లాంట్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. గత వైసీపీ హయాంలో తన నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనే సమయంలో ఒక తండ్రి వేసిన ప్రశ్న తనను ఎంతగానో ఆలోచింపచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి కార్యక్రమం సందర్భంగా అక్కడకు వెళ్లిన తనను, ఇంట్లో ఒక్కరి చదువుకే అప్పటి వైసీపీ ప్రభుత్వం డబ్బులేసింది., ఇంకో పిల్లాడిని కూలికి పంపాలా అంటూ ఆ తండ్రి వ్యక్తం చేసిన ఆవేదనను తాను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అప్పటికే ఇటువంటివి అనేకం ఆయన దృష్టికి రావడంతో పిల్లల చదువుకు ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని విద్యార్థులందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే అర్హులైన విద్యార్థులందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. తల్లికి వందనం అమలు కోసం ఒకే రోజు రూ.10,000 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. రాజకీయాలు ఉండకూడదు, విద్యాలయాలు బాగుపడాలని ఎటువంటి గుర్తులు లేకుండా బ్యాగులు, యూనిఫాం, పుస్తకాలను విద్యా సంవత్సరంలో సకాలానికే పిల్లలకు అందిస్తున్నారని వివరించారు. సైకిళ్ల పంపిణీ సమయంలోనూ వాటికి పచ్చ రంగు వేయాలని కొందరు సూచించగా తాను వద్దన్నానని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. చదువుకుంటే వారికే అన్నీ అవగాహనకు వస్తాయని చెప్పానన్నారు. ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో ఏం చేస్తున్నారో, అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే అసెంబ్లీ సమావేశాలు చూడటానికి పాఠశాల విద్యార్థులకు అనుమతులు ఇచ్చారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

**గ్రాట్యుటీ కల నిజం....**

ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ కలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లోనే రూ.20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అమలు చేసినట్లుఎమ్మెల్యే చెప్పారు.

**మినీ కేంద్రాలకు అప్‌గ్రేడ్, పదోన్నతులు...**

రాష్ట్ర వ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఇందులో భాగంగా మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి పూర్తి స్థాయి వేతనాలు అందించనున్నారు. అదనంగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను కొత్తగా నియమించనున్నారు.అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని, వేతనాల పెంపు అంశాన్ని కూడా సాధ్యమైనంత త్వరగా అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

**గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థను దివాళా తీసే స్థితి...**

గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీసే స్థితికి తీసుకెళ్లిందని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు. వారు చేసిన అప్పుల వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రానికి ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమంలో రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

# పామూరు సర్పంచ్ పీఠం పై నేతల ఆశలు

రాజకీయం వేడెక్కింది. పామూరు పంచాయతీ ఓసికి కేటాయిస్తే సర్పంచ్ పదవిని కైవసం చేసుకోవాలని నాయకులు తహతహలాడుతున్నారు. టీడీపీలో కొనసాగుతున్న నాయకులు మాత్రం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాత నాయకులకే సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తారని అంటున్నారు. ఇదే క్రమంలో గతంలో కాపులకు సింగిల్ విండో అధ్యక్ష పదవి ఇచ్చారు. కాపు నేత ఆకుపాటి వెంకటేష్ సర్పంచ్ పదవి పై ఆశతో ఉన్నారు. ఆర్థిక, అంగ బలం తనకు కలిసి వస్తాయని ఆశిస్తున్నారు. బిసిలకు రిజర్వ్ అయితే ముస్లిం నాయకులు సర్పంచ్ పై కన్నేశారు. పట్టణ టిడిపి అధ్యక్షునిగా ముస్లిం నాయకుడు అమీర్ కొనసాగుతున్నారు. కానీ వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాయకులు మాత్రం యాదాల సాయికే అవకాశం ఉంటుందని నమ్మకంతో ఉన్నారు. పామూరు పంచాయతీలో 6,000 ముస్లిం ఓటర్లు, 2500 మంది కాపుల ఓట్లు ఉన్నాయి. వారితో పాటు బోయ, ముత్రాసి, బెస్త కులాలకు చెందిన బిసిల ఓట్లు ఉన్నాయి. కమ్మ, రెడ్డి ఓట్లు కొంత ఉన్నా పట్టణ రాజకీయాలను వారు శాసించే స్థాయిలో లేరు. ముస్లింల ఓట్లు బలంగా ఉన్నా ప్రధాన పార్టీలకు చెరి సగం ఓట్లు ఉన్నాయి. ఆర్థికంగ బలంగా ఉన్న ఆర్యవైశ్యులు పామూరు పంచాయతీలో ప్రధాన పార్టీలను నడిపించే పరిస్థితి. కానీ ప్రస్తుతం వైసీపీకి నాయకుడెవరనే చర్చ నడుస్తోంది. వైసీపీ నుండి ఆర్యవైశ్యులలో స్థాయి ఉన్న నాయకుడు లేడనే చెప్పవచ్చు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి మరింత బలపడనుంది. అయితే పామూరు మేజర్ పంచాయతీలో తమ ఉనికిని కాపాడుకునేందుకు వైసీపీ ప్రయత్నించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పామూరు పట్టణ టిడిపిలో పాత, కొత్త నాయకుల మధ్య సఖ్యత కుదరదని వైసీపీ నాయకులు చెబుతున్నారు. టిడిపి నాయకుల మధ్య సమన్వయ లోపం ఖాయమని దానిని తమ అవకాశంగా మల్చుకునేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి. పామూరు మండలంలో వైసీపీకి అంతా తానై వ్యవహరించే మండల కన్వీనర్ హుస్సేన్‌రెడ్డి బెంగుళూరులో ఎక్కువగా ఉంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే పరిస్థితుల్లో వైసీపీ పరిస్థితి ఏమిటనే చర్చ కూడా పామూరు పట్టణంతో పాటు మండలంలో చర్చ జరుగుతుంది.

# భూ వివాదాల్లో బొల్లా జైలుకు వెళ్లడం ఖాయం

చెప్పవలసిన అవసరం లేదని, మీకు తగిన విధంగా మా నాయకులు, ప్రజలు సమాధానం చెబుతారని ఇప్పటికైనా అసత్యాలు మాని వాస్తవాలు మాట్లాడడాలని హితవు పలికారు. టిడిపిలో నాయకులు కార్యకర్తలు మధ్య చిచ్చు పెట్టేందుకు బ్రహ్మనాయుడు రెచ్చగొట్టే తీరును మా శ్రేణులు గ్రహిస్తున్నారని, మీకు తగిన విధంగా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. పల్నాడు జిల్లా సమగ్ర అభివృద్ధికి మార్చి ఏడో తేదీన జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు సీఎం చంద్రబాబు నాయుడుని కలవనున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్ది, ప్రతి రైతుకు లక్ష రూపాయలు ఆదాయం పెంచడంమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అలాగే జిల్లాలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి దిశగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**బొల్లాకు మతిభ్రమించింది : మక్కెన**

వినుకొండ నియోజకవర్గంలో సొసైటీ చెరువులు ఎన్ని ఉన్నాయో కూడా తెలియని బొల్లా బ్రహ్మనాయుడు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జున రావు విమర్శించారు. వేల్పూరు సొసైటీ చెరువును మీ ఎంపీపీ అనిల్ కుమార్, ఈపూరు సొసైటీ చెరువును వైసిపి నాయకుడు బుచ్చయ్య చౌదరి, కనుమల్లపూడి చెరువు వైసీపీ జడ్పీటిసి చౌడయ్య చేస్తున్నారని, పెద్దకంచెర్ల చెరువు ఒక్కటే సొసైటీ చెరువు కాదని, బ్రహ్మనాయుడు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు ఒక పాల వ్యాపారిగా వందల కోట్లు ఎలా సంపాదించాడో ప్రజలకు చెప్పాలన్నారు. కల్తీ పాలు, అవినీతి, అక్రమాలు, దందాలు చేసి కోట్లకు పడగలెత్తిన బొల్లా సీఎం చంద్రబాబు నాయుడును, చీఫ్ విప్పి జీవి ఆంజనేయులు విమర్శించే స్థాయి కాదని ఖండించారు. వ్యక్తిగత స్వార్థం కోసం అధికారం అడ్డం పెట్టుకొని నాడు బ్రహ్మనాయుడు కోల్డ్ స్టోరేజీని వేల్పూర్ లో నిర్మించి రైతులకు అన్యాయం చేశాడన్నారు. గిట్టుబాటు ధర కల్పించాలని అడిగిన రైతుపై చెప్పుతో దాడి చేసి హత్యాయత్నం కేసు పెట్టిన దుర్మార్గుడు బ్రహ్మనాయుడు అని అన్నారు. నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సేవకే శివశక్తి ఫౌండేషన్

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు











(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 01)
పేదలకు సేవ చేసేందుకే శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ స్థాపించి గత 27 ఏళ్లగా ప్రజలకు సేవ చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. స్థానిక గంగినేని ఫంక్షన్ హాల్ లో ఆదివారం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి నేత్రాలయం సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా చీఫ్ విప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ ద్వారా నా కుమారుడు, నా మనవడు వారి తర్వాత నా వారసులందరూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. ఫౌండేషన్ ద్వారా వినుకొండ నియోజకవర్గంలోనే కాకుండా మన చోట్ల నుండి వచ్చిన వేలాదిమంది వృద్ధులకు కంటి శుక్ల ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. శివశక్తి అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి వైద్య శిబిరానికి 520 మంది వృద్ధులు హాజరు కాగా, శంకర కంటి నేత్రాల నుండి వచ్చిన వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని పౌండేషన్ మేనేజర్ ఫణికుమార్ తెలిపారు. వీరిలో 370 మందికి కంటి శుక్ల ఆపరేషన్ అవసరమని వైద్యులు గుర్తించినట్లు, వీరందరికీ శంకర కంటి ఆస్పత్రికి తరలించి కంటి శుక్ల ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని మేనేజర్ తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెనా మల్లికార్జునరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 కోట్ల ఉచిత వైద్య సేవలందుకున్న ప్రకాశం ప్రజలు



## శ్రీరామ్ సూపర్‌స్పెషాలిటీ వైద్యులు చాపల వంశీకృష్ణ, శాంతకుమారి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)**

ప్రకాశం జిల్లా ప్రజలు రూ.2 కోట్ల మేర ఉచిత వైద్య సేవలు తమ హాస్పిటల్ నుంచి అందుకున్నారని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హైస్పిటల్ వైద్యులు చాపల వంశీకృష్ణ, శాంతకుమారిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ హాస్పిటల్ 2013 లో స్థాపించిన మొదటి నుండి "విద్య - వైద్య" రంగాలలో సేవలను తన రెండు కళ్ళ సిద్ధాంతం గా భావించి, పేద ప్రజల కుటుంబ ఆరోగ్య సంరక్షణ కోసం ఉచితంగా అనేక వైద్య సేవలు అందిస్తూ వస్తోంది. ఇందు కొరకు అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగానే జిల్లాలోని మారు మూల ప్రాంతాలలో సైతం విరివిగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించింది. ఈ శిబిరాలలో మల్టీ స్పెషాలిటీ వైద్యులచే ఉచిత వైద్య సేవలు, అవసరమైన సాధారణ పరీక్షలతో పాటుగా ఖరీదైన స్పెషాలిటీ పరీక్షలు మరియు మందులు కూడా ఉచితంగా అందించింది. ఇలా అందించిన వైద్య సేవలను క్రోడీకరించగా ఆశ్చర్యకరమైన రీతిలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. 2023, 2024, 2025 మూడు సంవత్సరాలలో మొత్తం 15,184 మంది ప్రజలు రూ.1,89,35,940 రూపాయల విలువ గల వైద్య సేవలను ఉచితంగా పొందారన్నారు. సంవత్సరాల వారీగా చూస్తే 2023వ సంవత్సరంలో మొత్తం 3,930 మంది రోగులు రూ.48,66,950 విలువ గల వైద్య సేవలు, 2024 సంవత్సరంలో 5,695 మంది రోగులు రూ.66,91,190 విలువ గల వైద్య సేవలు, 2025 సంవత్సరంలో 5,559 మంది రోగులు రూ.73,77,800 విలువైన ఉచిత వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. తమ మీద ఇంత అభిమానాన్ని చూపించి ఆదరించిన ప్రకాశం జిల్లా ప్రజలకు, సేవలు అందించిన వైద్యులు, సిబ్బంది, టెక్నీషియన్స్, సహకరించిన అందరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

SRIRAM SUPER SPECIALITY HOSPITAL,
ONGOLE
FREE CAMPS SUMMARY 2025

| R | NAME OF THE SERVICE | NO.OF PEOPLE UTILISED |
|---|---|---|
| 1 | OPS | 5559 |
| 2 | GRBS | 3266 |
| 3 | ULTRASOUND | 90 |
| 4 | BMD | 1522 |
| 5 | FOOT SENSATION | 1173 |
| 6 | TSH | 504 |
| 7 | ECG | 983 |
| 8 | URIC ACID | 162 |
| 9 | HB | 891 |
| 10 | PFT | 169 |
| 11 | VITALS | 5130 |
| 12 | PHARMACY | 5130 |
| | Total Value In Rupees | 73,77,800/- |

VALUE OF THREE YEARS CAMPS

GRAND TOTAL - 1,89,35,940/-

# సంక్షేమానికి సారథి ఎమ్మెల్యే సాంబన్న
# 61 మందికి రూ.38 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు





**20 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ**

**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మార్చి 01)**

పర్చూరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 61 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 20 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను అందజేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా....అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించడం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ చెక్కులు కొంత ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

దివ్యాంగులకు ....కొత్త ఆశలుసమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు సహకరించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందించడం ద్వారా వారి దైనందిన జీవనంలో స్వయం ఆధారితత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ఎ
ోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసేవే లక్ష్యం....ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ సేవ చేయడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చొరవను అభినందించారు. ఎమ్మెల్యే ఏలూరి సేవానిరతి పట్ల దివ్యాంగుల భావోద్వేగ వాతావరణంలో కార్యక్రమం ముగిసింది.

# గుండెపోటుతో పత్తి పద్మావతమ్మ మృతి

## నివాళులర్పించిన
## డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 01)**

బద్వేల్ పట్టణంలోని ప్రముఖ మెడికల్ స్టోర్ వ్యాపారి పత్తి సురేష్ బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, మధుసూదన్ తల్లి పత్తి పద్మావతమ్మ ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ తల్లి పద్మావతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ ఎం సూర్యనారాయణరెడ్డి, కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కమలాపూర్ రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, అవోపా సెక్రెటరీ సివి నాగేశ్వరరావు, వార్త జర్నలిస్టు వల్లంకొండు వెంకటరమణ, దొంతంశెట్టి కిషోర్ కుమార్, మురళి ముచ్చర్ల సుధాకర్‌రావు, తుమ్మలపెంట సురేష్ బాబు, జొన్నలగడ్డ సుధాకర్, కొప్పర్తి రాజయ్య, వెంకటసుబ్బయ్య, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, తులసి వెంకట శివనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ, డాక్టర్ దిలీప్ గుప్తా, ప్రిన్సిపాల్ చిన్ని బసవయ్య, బెంగళూరుకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త సొల్లేటి వెంకటరమణ, సురేష్ బాబు బచ్చు సురేష్ బాబు, జొన్నలగడ్డ శ్రీధర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, సముద్రాల సురేష్ బాబు, ముచ్చర్ల కృష్ణ, పత్తి రాఘవేంద్రరావు, కృష్ణ కుమార్, రాము,పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు, పత్తి వారి కుటుంబ సభ్యులు మృతి చెందిన పద్మావతమ్మ భౌతికానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్ తల్లి పద్మావతమ్మ అందరితో ప్రేమ ఆప్యాయతగా పలకరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలాలో పాల్గొంటూ పలువురికి చేయూతనివ్వడంలో ఆమె సేవలు మరువలేనివి అన్నారు, మంచితనానికి మారుపేరుగా నిలిచినటువంటి పద్మావతమ్మ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమన్నారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని చేరుకోవాలని వారు ఆకాంక్షించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధార్యాన్నిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, పత్తి పద్మావతమ్మ అంత్యక్రియల కార్యక్రమానికి కడప జిల్లా స్థాయిలో అనేకమంది పాల్గొని ఆమె భౌతికయానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# భక్తులు కొరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు



**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 01)**

తిరునాళ్ళు సందర్భంగా భక్తులు కొరకు రేపు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు తెలిపారు. సోమవారం పొదిలి కొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరునాళ్ళు సందర్భంగా గత యేడాది ఏడు బస్సులు ప్రత్యేకంగా నడిపినట్లుగా అయితే ఈ సంవత్సరం పది బస్సులు పొదిలి నుండి పొదిలి కొండకు నడుపుటకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే శింగరకొండ పై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామీలు కొలువై నున్న క్షేత్రాలను దర్శించేందుకు భక్తులు తిరునాళ్ళకు వేల సంఖ్యలో హాజరు అవుతారు, కావున భక్తుల కొరకు గత యేడాది పది బస్సులు నడిపామని , ఈ యేడాది ఇరవై బస్సులు నడుపుతున్నట్లుగా తెలుపుతూ దర్శి , ముండ్లమూరు మీదగా శింగరకొండకు అధిక బస్సులు వెళ్తాయని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం బస్సులు నిలిపే స్థలాన్ని ఆర్టీసి ఆర్ఎం సత్యనారాయణ, డిపో మేనేజర్ వి శంకర్రావు స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రయాణం సాఫీగా సాగేలా పాయింట్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులకు కీలక సూచనలు చేశారు. భక్తులు ప్రైవేట్ వాహనాల వైపు వెళ్లి ఇబ్బంది పడకుండా, ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సురక్షిత రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం పోలీసులు

## కోడిపందెం ఆడుతున్న స్థావరం పై పోలీసుల దాడి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ యు సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ శివరామయ్య, చెంచయ్య, ఏఎస్ఐ మహబూబ్ భాషా, సిబ్బంది కలసి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండాయపాలెం గ్రామం, సముద్రం కాలువ ప్రాంతంలో కోడిపందెం స్థావరం పై ఆకస్మికంగా దాడులు నిర్వహించి కోడిపందాలు నిర్వహిస్తున్న 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 10 సెల్ ఫోన్లు, 2 కోళ్ళు, రూ.43,750 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ఎస్సివికె నిలయం అధ్యక్ష, కార్యదర్శులుగా ఐ సుబ్బారావు, గుంటక సుబ్బారెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 01)**

ప్రసిద్ధ శ్రీ కొప్పరపు వెంకట కృష్ణ సొసైటీ నిలయం సభ్యుల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా డాక్టర్ ఐ బాల సుబ్బారావు, సెక్రెటరీగా గుంటక సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా శాసనాల వీరబ్రహ్మం, జాయింట్ సెక్రెటరీగా కనిగిరి బాల వెంకట రమణ, కోశాధికారిగా యక్కలి రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిరిగి సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ రీడింగ్ రూమ్ సొసైటీ ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకొని వెళ్ళడంతో పాటు సామాజిక దృక్పథంతో పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని సొసైటీ సభ్యులు పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## సిపిఎం మార్కాపురం జిల్లా కార్యదర్శిగా దగ్గుపాటి సోమయ్య



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 01)

సిపిఎం మార్కాపురం జిల్లా కార్యదర్శిగా దగ్గుపాటి సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నిక. మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు కొరకు ఈరోజు ప్రెస్ క్లబ్ నందు సిపిఎం మార్కాపురం జిల్లా ప్లీనరీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశమునకు సిపిఎం సీనియర్ నాయకులు సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శిగా దగ్గుపాటి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులుగా సయ్యద్ హనీఫ్, ఉసా వెంకటేశ్వర్లు, పిసి కేశవరావు, కొమ్మాలపాటి మాల్యాద్రి,డికేయం రఫీ, గుమ్మా బాల నాగయ్య ల ను ఎన్నుకోవడం జరిగింది. ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గారు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి గారి సమక్షంలో ప్లీనరీ సమావేశం లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయాలంటూ ర్యాలీ





(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 01)

మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి అంటూ టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశాల కొరకు జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులుగా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు గ్రామంలో ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులను చైతన్య పరుస్తున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు, గ్రామస్థుల సహకారం వారికి వివరిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావు నేతృత్వంలో ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ కొల్లూరి సుధాకర్, యంపిటిసి పమిడి నాగేశ్వరరావు, స్థానిక ఉపాధ్యాయుడు కాట్రగడ్డ చంద్రమౌళి, కప్పగంతు జయరామయ్య, తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 01)

కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్కాపురం జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలని ఆయన కోరారు.

# గాంధీ పార్క్ విస్తరణ, అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

ఒంగోలు నగరంలో గాంధీ పార్క్ విస్తరణ, అభివృద్ధి పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదివారం పరిశీలించారు. గాంధీ పార్క్ నందు రూ.50 లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు పరిశీలించారు. పార్క్ ఎదురుగా వున్న ది ఫ్యాన్సీ గూడ్స్ మార్చంట్ అసోసియేషన్ వారితో సమావేశమయ్యారు. రోడ్డు విస్తరణకు సహకారం అందించాలని వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం, అవినీతికి తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. ప్రజలు మెచ్చేలా పనులు చేసినప్పుడే ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరువస్తుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. అనుకున్న సమయానికంటే ముందే పూర్తి చేయాలని వారికి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు తగినట్టుగా పనులు జరిగేలా చూడాలని, నిర్లక్ష్యం, అవినీతికి చోటు లేకుండా సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని దామచర్ల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర, మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కమీషనర్ కె వెంకటేశ్వరావు, ఫాన్సీ గూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెంచయ్య గుప్తా ,నగర టీడీపీ అధ్యక్షులు బండారు మదన్, టీడీపీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# సమాన హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మోటూరు ఉదయం కాలనీ లో సభ జరిగినది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేటికీ సమాన హక్కులు పొందలేకపోతున్నా రని, సమాన హక్కుల సాధనకు సమైక్యంగా ఉద్యమాలు చేయడం ద్వారానే వాటిని సాధించుకో గలరని అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచినా మహిళలు వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా, అంతరిక్షంలో మహిళలు పయనిస్తున్న స్థితిలో కూడా మహిళలపై వివక్షత దాడులు హత్యలు, అత్యాచారాలు పెరగటం బాధాకరం అన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు కాలరాయ బడుతున్నాయని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ స్ఫూర్తి సమానత్వ విలువలు మరుగున పడుతున్నాయని అన్నారు. మహిళలపై దాడులు అత్యాచారాలు పెరగడానికి కారణం బీజేపీ లాంటి పార్టీలు నిందితులను బహిరంగంగా సమర్థించడం జరిగుతొందన్నారు. కులం లేదా ఆస్తి కారణంగా ప్రేమ వివాహాల విషయంలో మోసం చేసినా నేరంగా పరిగణించకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. మన రాష్ట్రంలో కూడా పరువు హత్యలు పెరిగాయని, కులమత ఉన్మాద చర్యలు వ్యాప్తి చెందుతున్నాయని, స్త్రీలపై అత్యాచారాలు హింస పెరుగుతున్నాయని అన్నారు. ఆడపిల్లల చదువుకు ఉపాధికి ఆటంకాలు వస్తున్నాయని అన్నారు. యునెస్కో ప్రకారం ఆడపిల్లలు చదువును మానేయడానికి ముఖ్యమైన కారణం హింస అని, ఆడపిల్లలు చదువుకోవడానికి మంచి విద్యా వ్యవస్థ, భద్రత లేదన్నారు. ఈ సమస్యల వల్ల ఆడపిల్లలు చదువులో ఆంధ్రప్రదేశ్ లో వెనుకబాటులో ఉందన్నారు. మహిళలపై హింస రోజురోజుకు పెరగడానికి మరొక ప్రధాన కారణం మద్యాన్ని ప్రభుత్వం పాడి ఆవుగా మార్చింది ఫలితంగా స్త్రీలు పిల్లలు హింసకు గురవుతున్నారు. ఒక వైపు అధిక ధరలు, విద్యుత్ చార్జీల పెంపు ప్రజల నడ్డి విరుస్తున్నాయని వాటిని తగ్గించాల్సినటువంటి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసే అటువంటి చర్యలకు పాల్పడతా ఉందని వీటికి వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నగర ఉపాధ్యక్షురాలు కె విజయమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంబి శ్రీనివాసులు, ఐద్వా నాయకులు సిహెచ్ వెంకటేశ్వరమ్మ, గుంజి సత్యవతి, కె వసంత, యం కృప, కె భూలక్ష్మి, మంగమ్మ, కె గురవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యూసీమాస్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా బాపట్ల, చీరాల ఇంటర్నల్ అబాకాస్ పోటీలు




### విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించిన బాపట్ల ఎస్డీపిఓ జగదీష్ నాయక్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 01)

యూసీమాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సాహంగా బాపట్ల, చీరాల ఇంటర్నల్ అబాకాస్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీలు అందజేసిన క్రైం డిఎస్పీ, బాపట్ల ఎస్డీపిఓ జగదీష్ నాయక్, చీరాల ప్రభుత్వ వైద్యశాల సిఐఎస్ స్పెషలిస్ట్ డాక్టర్ మద్దాల సందీప్‌లు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం బాపట్లలోని అశోక్ కన్వెన్షన్ హాల్ నందు బాపట్ల, చీరాల విద్యార్థులకు యూసీమాస్ సంస్థ వారు ఇంటర్నల్ అబాకస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో బాపట్ల, చీరాల నుండి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు అంతా మొబైల్స్‌కి బానిసలుగా మారుతున్న తరుణంలో యూసీమాస్ విద్యార్థులు అబాకస్ నేర్చుకుంటూ గణితంలో రాణించడం గొప్ప విషయం అన్నారు. వారిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, యూసీమాస్ సంస్థ వారిని అభినందించారు. అనంతరం క్రైం డిఎస్పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ భారతీయులగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయం అని భారతీయులగా పుట్టడం మన అదృష్టం అని అన్నారు. నేటి పిల్లలే రేపటి భావి తరానికి పౌరులు అని, మిగతా దేశాల అన్నింటితో పోల్చుకుంటే భారత దేశానికి ఉన్న గొప్ప సంపద యువత అని, అందుకే మనం అభివృద్ధిలో మిగిలిన దేశాల కన్న ముందంజలో ఉన్నామని, ప్రపంచంలోని గొప్ప గొప్ప కంపెనీలు అన్నింటిలో ఎక్కువ మంది సీఈఓలు మన భారతీయులే అని, కేవలం చదువులోనే కాకుండా జీవితంలో కూడా గణితం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహిస్తూ పిల్లల్ని ఎంకరేజ్ చేస్తున్న ప్రపంచ స్థాయి అబాకస్ సంస్థ యూసీమాస్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూసీమాస్ సంస్థ స్టేట్ ఆపరేషన్స్ మ్యానేజర్ శ్రీకాంత్, యూసీమాస్ బాపట్ల, చీరాల డైరెక్టర్లు బొనిగల రాజేంద్రప్రసాద్, వనమా స్మైలీ నరసరావుపేట డైరెక్టర్లు కిరణ్, బ్లేసినా, పొన్నూరు డైరెక్టర్లు సాయి చందు, అనూష, కోర్స్ ఇన్స్ట్రక్టర్స్ బేతాళం ప్రత్యూష, రత్నకుమారిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వ్యతిరేక చర్యలను మానుకొని, ప్రశాంత వాతావరణం కల్పించాలి

## ఆపస్ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

ఉపాధ్యాయుల హాజరు వ్యవస్థ పై అమలు చేస్తున్న అత్యంత కఠిన, కేంద్రీకృత విధానాలు విద్యా వాతావరణాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఇప్పటికే ఉపాధ్యాయులు బోధనేతర పనులు, వివిధ కార్యక్రమాలు, పరిపాలనా బాధ్యతలతో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారు. అదనంగా అధికారులు తీసుకుంటున్న వరుస నిర్ణయాలు వారి పై మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురి చేస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో మరింత కఠిన హాజరు ఆంక్షలు విధించడం సమంజసం కాదని, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు మానుకొని ప్రశాంత వాతావరణం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ, ప్రధాన కార్యదర్శి జివి సత్యనారాయణలు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేకంగా పది నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను కూడా పూర్తిగా లేకుండా చేయడం అత్యంత అన్యాయంగా ఉంది అని, లీప్ యాప్‌లో తరచూ కనిపిస్తున్న సాంకేతిక ఇబ్బందులు, సర్వర్ డౌన్ సమస్యలు, నెట్‌వర్క్, సిగ్నల్ లోపాలు, ఇంకా అనేక అంతరాయాలు వంటి అనేక కారణాలు ఉపాధ్యాయుల నియంత్రణలో ఉండవు అని ఇలాంటి పరిస్థితుల్లో కనీస గ్రేస్ పీరియడ్ కూడా ఇవ్వకపోవడం వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోని నిర్ణయంగా భావించబడుతోంది అన్నారు. ప్రతి నిమిషాన్ని కఠినంగా లెక్కించి, ఒక నిమిషం ఆలస్యాన్నే తీవ్రంగా పరిగణించడం, అవుట్ టైమ్ నమోదుపై శిక్షాత్మక హెచ్చరికలు జారీ చేయడం వంటి చర్యలు ఉపాధ్యాయులను అనుమానంతో చూడడాన్ని సూచిస్తున్నాయి అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు అనుకూల దృక్పథం కాదు అని పాఠశాల స్థాయిలో హెడ్మాస్టర్లు, మండల స్థాయిలో ఎంఈఓలు, డివిజన్ స్థాయిలో డిప్యూటీ ఈవోలు, జిల్లా స్థాయిలో డిఈఓలు ఉన్నారు. స్థానిక పరిస్థితులను బాగా తెలిసిన ఈ పర్యవేక్షణ అధికారుల పై నమ్మకం ఉంచకుండా, విద్యాశాఖ కమిషనరేట్ నుండి పూర్తిగా కేంద్రీకృత నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదు అని తెలిపారు. స్థానిక అవసరాలు, భౌగోళిక పరిస్థితులు, రవాణా సమస్యలను పరిగణలోకి తీసుకునే స్వేచ్ఛ ఇవ్వాలి అన్నారు. ఉపాధ్యాయ వ్యతిరేకంగా భావించబడుతున్న కఠిన హాజరు ఆంక్షలను తక్షణమే పునఃసమీక్షించాలి. కనీసం పది నిమిషాల గ్రేస్ పీరియడ్‌ను కొనసాగించాలి. లీప్ యాప్ సాంకేతిక లోపాలు, సర్వర్ మరియు సిగ్నల్ సమస్యలను పరిష్కరించే వరకు శిక్షాత్మక చర్యలు నిలిపివేయాలి. హెడ్మాస్టర్లు, వీఓలు, డిప్యూటీ ఈవోలు, ఐఓలపై నమ్మకం ఉంచి వారికి తగిన పరిపాలనా స్వేచ్ఛ ఇవ్వాలి. పూర్తిగా కేంద్రీకృత నియంత్రణ విధానాన్ని పునఃపరిశీలించి, సంఘాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేని ప్రశాంత వాతావరణం కల్పించాలి. ఉపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో, విశ్వాసంతో పనిచేసినప్పుడే విద్యా నాణ్యత మెరుగుపడుతుంది. కఠిన పర్యవేక్షణ కంటే పరస్పర గౌరవం, సహకారం ముఖ్యమైనవి. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అంశాన్ని పరిగణించి తగిన సవరణలు చేయాలని ఎపియుఎస్ రాష్ట్ర శాఖ పక్షాన గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి పరిస్థితులే కొనసాగితే, అవసరమైతే తదుపరి ఉద్యమ కార్యాచరణను నిర్ణయించుకుంటామని కూడా తెలియజేశారు.




# నవోదయలో ప్లాంట్ ప్రారంభించిన ప్రిన్సిపాల్ సి శివరామ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని (రివర్స్ ఆస్మోసిస్) ఆర్ఓ వాటర్ ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను వాడుకలోకి తీసుకొని రావడానికి బ్యాచ్ 1994-2001 పూర్వ విద్యార్థులు ముందు వచ్చారు. విద్యాలయంలో ఆర్ఓ ప్లాంట్‌ను ఆదివారం విద్యాలయ ప్రిన్సిపాల్ సి శివరామ్, పూర్వ విద్యార్థులు కలిసి ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు బ్యాచ్ 1994-2001 స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ సదుపాయానికి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సి శివరామ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా విద్యార్థులకు నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నుండి రక్షించవచ్చని తెలిపారు. పూర్వ విద్యార్థులు యొక్క ఆలోచనలు, సామాజిక బాధ్యతను ప్రశంసించారు. పూర్వ విద్యార్థుల దాతలకు అభినందించారు. అలాగే వారికి ఘనంగా సన్మానించారు. 1994-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు డాక్టర్ రవీంద్రరెడ్డి, ఉడుముల గౌతంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రవీంద్ర నాయక్, డాక్టర్ లక్ష్మీ రేఖ, షామిలి, నాగార్జున, నాగమల్లేశ్వరి, ఆదిలక్ష్మి, శ్రీ హరి నాయక్, శ్రీనివాసరావు, అనిల్, దేవ సహాయం, అలాగే ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు రత్నాకర్, రాము, సుకన్య, జగదీశ్వరి, చక్రవర్తి, కోటి, సీనియర్ టీచర్ తాతయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలను నిలబెడుతున్న సీఎం రిలీఫ్ ఫండ్

## చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

## సీఎం సహాయ నిధి ద్వారా 1655 మంది పేద కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 01)

ప్రణాపాయస్థితిలో ఉన్న నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం జీవీ ఆంజనేయులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 76 మందికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 42.38 లక్షలు ఆర్థిక సహాయ నిధి చెక్కులు, 7 ఎల్ వో సి లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ ఇది ఒక వరమని, వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి పాలనలో వినుకొండ నియోజకవర్గంలోని 1655 మంది పేద కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు 11.5 కోట్లు సీఎం సహాయ నిధులు అందించి ఆదుకోటం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి సహాయని చెప్పారు పంపిణీ విషయంలో జగన్ ప్రభుత్వం అలసత్వం ఉండేదని ఐదేళ్లలో నాడు కేవలం 500 కూడా సహాయనిధి చెక్కులు ఇవ్వలేదని,1655 మంది పేదలకు సీఎం సహాయ నిధులు చెక్కులు అందజేయటం సంతోషకరమన్నారు. ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకునే పేదవాళ్లు ఇబ్బంది పడకూడదని సీఎం చంద్రబాబు నాయుడు ఆలస్యం చేయకుండా సీఎం సహాయ నిధులు విడుదల చేస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల










(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 01)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని 32వ వార్డులో దూదేకుల నాసరయ్య నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని నయారా పెట్రోల్ బంక్ ఎదుట టీడీపీ రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి శ్రీశైలం చేరుకుని అక్కడ కొలువైన ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ పూజారులు స్వామి వారి వేద ఆశీర్వచనాలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కాపురం ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, కుందురు కాశిరెడ్డి, మార్కాపురం మండల తహశీల్దార్ చిరంజీవి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబాటు

**వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు చారిత్రాత్మకం**
**సాంకేతికతతో సేవల మెరుగుదలకు 5జి స్మార్ట్‌ఫోన్లు**
**అప్‌గ్రేడ్‌లు, కొత్త నియామకాలు, సౌకర్యాల విస్తరణ**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 01)

అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, సూపర్వైజర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి ఒక్కో కేంద్రానికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలను పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని జీవీ గారు పేర్కొన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టామని తెలిపారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన గ్రాట్యుటీ డిమాండ్‌ను కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లోనే రూ. 20 కోట్లు కేటాయించి, అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అంగన్వాడీలకు అండగా నిలిచిందని వివరించారు. వేతనాల పెంపు అంశాన్ని కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5 స్మార్ట్‌ఫోన్లు అందించినట్లు తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో హాజరు శాతం 70% నుండి 96%కి పెరగడం కూటమి పాలనలో వచ్చిన ప్రత్యక్ష ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు జీవీ తెలిపారు. ఈ క్రమంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి కల్పించి పూర్తి స్థాయి వేతనాలు అందించనున్నారు. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులనునియమించనున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు, నీటి యంత్రాలు, టాయిలెట్ సౌకర్యాలు, వేసవిలో 15 రోజుల సెలవులు, ఆటవస్తువులు, బోధన చార్టులు, ఇండక్షన్ స్టవ్‌లు, నాణ్యమైన వంట పాత్రలు అందజేసినట్లు తెలిపారు.అంగన్వాడీలు ప్రతిపాదించిన 9 ప్రధాన డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తుందని జీవీ ఆంజనేయులు గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దెబ్బతీసి వెళ్లిందని, వారు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని తెలిపారు.

## చరిత్ర చదువుకో విజయేంద్రప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

సినీ రచయిత విజయేంద్రప్రసాద్ చరిత్ర చదువుకోవాలని, చరిత్ర చదువుకోకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద వక్రీకరిస్తూ మాట్లాడితే ఊరుకునేది లేదని వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హెచ్చరిక చేశారు. బహుజన రచయితల వేదిక ఆధ్వర్యంలో ఈ మేరకు విజయేంద్ర ప్రసాద్ వ్యాఖ్యలను నిరసిస్తూ ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బహుజన రచయితల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ కార్యవర్గ సభ్యులు అట్లూరి రాఘవులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్ర చదువుకోకుండా సినిమా రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడదాం సరికాదని, అంబేద్కర్ చరిత్ర త్యాగాల చరిత్ర అని, ఆయన చరిత్ర ఈ దేశ ప్రజలందరికీ ఆదర్శమైనదని అన్నారు. మాల ఉద్యోగుల సంఘం జేఏసీ అధ్యక్షుడు తుళ్ళి మళ్ళి అశోక్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రను తెలుసుకోకుండా, వక్రీకరించి మాట్లాడటం విజయేంద్రప్రసాద్ కావాలనే చేస్తున్నాడని, ఇది ఆర్ఎస్ఎస్ ఆడుతున్న కుట్రలో భాగమని, ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. విద్యావేత్త డి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన మహోన్నతుడి చరిత్ర మీదే వక్రీకరణకు పాల్పడడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఈ సమావేశంలో సాహితీవేత్త ఎద్దు విజయ్ కుమార్, ఉపాధ్యాయుడు ధర్నాసి చిరంజీవి, బండారు రామా నాట్యమండలి అధ్యక్షుడు మిట్నసల శాంతారావు, త్రిబుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ టి శ్రీకాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించగా, ఇటీవల మరణించిన బహుజన కవి పిన్నిక శ్రీనివాస్ కు నివాళిగా సమావేశంలో కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## పుల్లలచెరువు ఎస్ఐ గా ఎస్ సాంబశివరావు బాధ్యతలు స్వీకారం




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 01)

పుల్లలచెరువు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ సాంబశివరావు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు కూడా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ సాంబశివరావు మాట్లాడుతూ చట్టసమ్మత పరిపాలనతో పాటు ప్రజలతో స్నేహపూర్వక వైఖరిని అవలంబించడం తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నేరాల నియంత్రణలో ఎలాంటి రాజీ పడబోమని తెలిపారు. అక్రమ మద్యం, జూదం, ఇసుక అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రత, బాలల రక్షణ అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, ఫిర్యాదులకు తక్షణ స్పందన అందిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్, ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా సమాజంలో నమ్మకం పెంచడమే లక్ష్యమని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి వైపు దృష్టి సారించాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటామని వెల్లడించారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## చాలీసా పారాయణతో అదరగొట్టిన చిన్నారులు విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహూకరించిన శ్రీగిరి నిర్వాహకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

పాఠశాలల విద్యార్థులు, చిన్నారుల హనుమాన్ చాలీసా పారాయణతో గోవింద నామాల పఠనంతో శ్రీగిరి ఆదివారం ప్రతిధ్వనించింది. ప్రముఖ ఆధ్యాత్మిక శిక్షణ సంస్థ చిన్మయ మిషన్ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న అమృత మహోత్సవం వేడుకల్లో భాగంగా శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో హనుమాన్ చాలీసా పారాయణతో పాటు ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులు, శ్రీగిరి వేద పండితులు పి భాను ప్రకాష్‌శర్మ, చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య విద్యార్థులతో సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహింపజేశారు, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, శ్రీ గిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ శ్రీగిరి బాల విహార్ విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు భక్తులకు శ్రీవారి అన్న ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ గాయకురాలు బొల్లాపల్లి ఫణి దీప్తి భక్తి సంకీర్తనలతో భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.









## శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 01)

ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ గాయత్రి రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి, శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకుని వచ్చి తమ ఉన్నత విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని తెలిపారు. ఏదైనా ఒక లక్ష్యాన్ని గురిగా పెట్టుకొని చదవాలని కష్టపడి చదివితే విజయం తమ సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# బ్యాట్మెంటన్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేసిన పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

అంబరాన్ని అంటిన బ్యాట్మెంట్ క్రీడా సంబరాలు హైదర్ క్లబ్ వేదికగా జరిగిన ఈ పోటీలకు రాష్ట్ర స్థాయి..జాతీయ స్థాయి ఆటగాళ్లు పాల్గొని వారి ప్రతిభను కనపరచడం విశేషం. స్వర్గీయ గుమ్మడి పవన్ కుమార్ మోమోరియల్ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ పోటీలు ముగింపు వేడుకలు ఒంగోలు హైదర్ క్లబ్‌లో ఘనంగా జరిగాయి. గత రెండు రోజులు క్రితం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్,నాఖణూ చైర్మన్ రియాజ్ ముఖ్యతిథులుగా హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. కొమ్మినేని లక్ష్మణ్ చౌదరి అధ్యక్షతన గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి జాతీయస్థాయి ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొనడానికి హైదరాబాద్ పుల్లెల గోపీచంద్ అకాడమీ నుండి పలు టీమ్స్, తమిళనాడు ,బెంగుళూరు నుండి పాల్గొనడం విశేషం. పోటీలలో విజేతలకు ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళి కృష్ణ చేతులమీదుగా బహుమతి ప్రధానం జరిగింది. మొదటి మహుమతి మయాంక్, విష్ణు, రెండవ బహుమతి సైలో దియాన్ష్, మూడవ బహుమతి గోపినాథ్, విగ్నేష్, నాల్గోవ బహుమతి సాయిరామన్, జయాన్ష్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిబిఏ సెక్రటరీ విజయ్ కృష్ణ, హైదర్ క్లబ్ అధ్యక్షులు సిఎం రెడ్డి, రిటైర్డ్ ఏఎస్పీ, జెఎస్పీ లీగల్ సాయి బాబా, క్రిడాయ్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.







# స్వర్గీయ గుమ్మడి పవన్ క్రీడాకారుల మన్ననలను పొందారు

## ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

బాడ్మింటన్ క్రీడాకారుడుగా స్వర్గీయ గుమ్మడి పవన్ క్రీడాకారుల మన్నలను పొందారని మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కొనియాడారు. ఒంగోలు హైదరి క్లబ్ నందు గుమ్మడి పవన్ మెమోరియల్ ఆధ్వర్యంలో జరిగిన బాడ్మింటన్ పోటీలను ఆయన తిలకించి క్రీడాకారులను అభినందించారు. గుమ్మడి పవన్ తనకు మిత్రుడు అని, అతడిని కోల్పోవడం జిల్లా బాడ్మింటన్ రంగానికి తీరని లోటు అని అన్నారు. ఆయన పేరుతో పవన్ మిత్రమండలి బాడ్మింటన్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి క్రీడలు ఒంగోలు నగరంలో మరెన్నో నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొమ్మినేని లక్ష్మణ్, పావులూరి విజయకుమార్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమోహన్‌రెడ్డి, జీవి ఆంజనేయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.







# వయసు పైబడిన ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## ఆర్థో డాక్టర్ అంజన్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 01)




బద్వేల్ ఆవొపా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయుట జరిగినది. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య వర్తక సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా, ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాదుకు చెందిన ప్రముఖ డాక్టర్ ఆర్ అంజన్ కుమార్ (ఆర్థో), డాక్టర్ శ్రీ కృష్ణమోహన్ (ఫిజియోథెరపీ) ఈ వైద్య శిబిరంలో రోగులను పరీక్షించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి బద్వేల్ పట్టణ నలుమూలల నుండి అశేష జన సంఖ్య పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొనుట జరిగినది. ఈ కార్యక్రమం అవోప అధ్యక్షులు నూకల రెడ్డయ్య, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి తులసి సుబ్రహ్మణ్యం, తదితర సభ్యులతో పాటు రాష్ట్ర అవోపా రీజనల్ వైస్ ప్రెసిడెంట్ చప్పరపు సుబ్బారావు, మహిళా మండలి సభ్యులతో పాటు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు, యోగివేమన ఈసీ నెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, రాష్ట్ర మహిళా సంఘ వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి దేవి, బద్వేల్ ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు దేవతి లలిత, కడప జిల్లా ఆవోపా అధ్యక్షులు గూడూరు హరికృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త సన్నతి శ్రీనివాసులు, స్థానిక ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉచిత వైద్యంతో పాటు మందుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆర్థో డాక్టర్ అంజన్ కుమార్ మాట్లాడుతూ వయసు పైబడిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్థో సమస్యలు సంభవిస్తే నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సంబంధించిన డాక్టర్లను సంప్రదించి తగిన సలహాలు, సూచనలు తీసుకోవడం వలన ప్రాథమిక దశలోనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. నిర్లక్ష్యం చేస్తే అనేక రకాల ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. అలాగే తినే ఆహారపు అలవాట్లలో కూడా చాలా వరకు మార్పు చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్థో, ఫిజియోథెరపీ సమస్యల పైన ఇరువురు డాక్టర్లు పలువురికి క్షుణ్ణంగా పలు విషయాలు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు డాక్టర్లకు పలువురు కమిటీ సభ్యులకు ఆవోపా కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి వాసవిమాత ఫోటో ఫ్రేమ్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాచపూడి వెంకటరత్నం, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, గంగిశెట్టి ధనలక్ష్మి, పలువురు అవొప కమిటీ సభ్యులు, మహిళా మండలి, తదితరులు పాల్గొన్నారు.





# మహిళల ఆధ్వర్యంలో 2కే రన్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 01)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 3వ తేదీ ఉదయం 8 గంటలకు పొదిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి కర్నూలు రోడ్డు మీదుగా పెద్ద బస్టాండ్ సర్కిల్ వరకు రాజకీయ పార్టీలకు అతీతంగా 500 మంది మహిళామణులతో 2కే రన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అమరావతి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి ప్రాంతంలోని మహిళామణులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో పాటు అన్ని సామాజిక వర్గాల మహిళామణులు ఉత్సాహంగా ఈ 2కే రన్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మహిళలు ఆనవాయితీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మార్చి 8న కూడా మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# దోమలు నివారించేందుకు స్ప్రే మిషన్‌ను బహూకరించిన 27వ డివిజన్ కన్వీనర్ పప్పు శ్రీనివాసరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 01)

ఒంగోలు నగర అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సూచన మేరకు దోమల నివారణ స్ప్రే మిషన్ ను 27వ డివిజన్ కన్వీనర్, ఒంగోలు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పప్పు శ్రీనివాసరావు మిషన్‌ని కార్పొరేషన్ శాఖకు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ వెంకటేశ్వరరావు హాజరవడంతో వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ వైష్ణవి, సానిటరీ సెక్షన్ ఎస్ఎస్ పిచ్చయ్య, 3వ డివిజన్ ఇన్స్‌పెక్టర్ దుగ్గిరాల వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ క్లస్టర్ పాలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, పీఎస్ బాబు, బిజెపి మీడియా ఇన్చార్జి ధనిశెట్టి రాము, బూత్ కన్వీనర్ వాకాటి వెంకటేష్, తాటిసెట్టి ఆంజనేయులు, డివిజన్ సెక్రెటరీ ఇత్తడి ప్రభు, నారాయణ, శివ, ఎస్‌డి కరిముల్లా, నక్కా ప్రసాద్, టి హేమంత్, ఎన్ భాస్కర్, సానిటరీ మేస్త్రీలు, స్థానిక కూటమి సభ్యులు పాల్గొన్నారు.